# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక






సంపుటి :13 సంచిక :8 శనివారం 12-9-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/


## ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో
# బ్రిక్స్ దూకుడు

- భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం
- 4 దేశాలతో మొదలైన కూటమి.. నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరణ
- ప్రపంచ జనాభాలో దాదాపు సగం
- ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతు వాటా
- వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికతలో సహకారానికి కొత్త అవకాశాలు
- బ్రిక్స్ ద్వారా ప్రపంచానికి భారత్ చేరువవుతోందన్న ప్రధాని మోడీ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ కూటమి దూసుకెళ్తోంది. 4 దేశాలతో మొదలైన ఈ వేదిక నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరించి.. ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి, ప్రపంచ ఎగుమతుల్లో 24 శాతం వాటాకు ప్రతినిధిగా నిలిచింది. ఈ నేపథ్యంలో వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సరఫరా గొలుసుల రంగాల్లో భారత్‌కు కొత్త అవకాశాలు తెరుచుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.




02



02

### భూకంపాన్ని సృష్టించిన
# ఇజ్రాయెల్..

- హెజ్బొల్లా టన్నెల్‌పై ఇజ్రాయెల్ దాడి.. 4.1 తీవ్రతతో భూకంపం
- బాంబుల తీవ్రతతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ ప్రకంపనలు
- భూకంపంగా నమోదైన ప్రకంపనలు.. 4.1 తీవ్రతగా గుర్తింపు
- దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనల ప్రభావం
- అలి అల్ తాహెర్ రిడ్జ్‌లో హెజ్బొల్లా స్థావరంపై దాడి
- భారీ దాడితో టన్నెల్ పూర్తిగా కూల్చివేత
- దాడిని ధ్రువీకరించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు
- ఇరాన్ నిధులతో నిర్మించిన స్థావరాలను ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్



# కులగణన ఒక 'ఎక్స్‌రే'

- తెలంగాణ కులగణన సర్వే దేశానికే ఆదర్శం
- జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలి
- కులగణన చేద్దామా? వద్దా? బీజేపీ సూటిగా చెప్పాలి
- కులగణనతోనే బలహీన వర్గాలకు న్యాయం..
- దేశ సంపద సమాన పంపిణీకి మార్గం
- తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా సర్వే చేయాలి
- వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదారాబాద్,
దేశంలో సామాజిక అసమానతలను తొలగించి బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కులగణన చేద్దామా? వద్దా? అనే విషయాన్ని బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే ను దేశానికి ఆదర్శంగా తీసుకుని, దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి సమగ్ర సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో జనగణన, కులగణన అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. కులగణన అనేది కులాలకు, రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశం కాదని, సమాజ శ్రేయస్సుకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. సమాజంలో

-మిగతా 2 లో

## పాలనలో 'స్పీడ్'
# పెరగాల్సిందే

**"ఫైళ్ల" 'పరిష్కారం'లో 'జాప్యం'పై సీఎం చంద్రబాబు తీవ్ర 'ఆగ్రహం'**


- ఫైళ్ల జాప్యంపై సీఎం చంద్రబాబు సీరియస్
- నెలరోజుల్లో ప్రభుత్వ ఫైళ్లన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని ఆదేశం
- సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు సూచన
- క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రజా సమస్యలు తెలుసుకోవాలని దిశానిర్దేశం

**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :**
ప్రభుత్వ ఫైళ్ల పరిష్కారంలో జాప్యాన్ని ఏమాత్రం సహించేది లేదని, పాలనలో వేగం పెంచాలని సీఎం చంద్రబాబు అధికారులను గట్టిగా హెచ్చరించారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు ఫైళ్లను వీలైనంత వేగంగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పరిపాలనపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**జాప్యం చేస్తున్న కొందరు అధికారుల తీరుపై సీఎం తీవ్ర ఆగ్రహం**
సకాలంలో దస్త్రాలను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్న కొందరు అధికారుల తీరుపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లోపు ఫైళ్లు క్లియర్ చేసిన వారిని అభినందిస్తూనే, గంటల వ్యవధిలోనే పూర్తి చేసిన వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉన్నతాధికారులు గైర్హాజరు కావడంపై ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి ఈ సమావేశానికి కొందరు ఉన్నతాధికారులు గైర్హాజరు కావడంపై

-మిగతా 2 లో





02

# బ్రిక్స్‌దే పైచేయి..

- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా దాదాపు 40 శాతమన్న పుతిన్
- జీ7 దేశాల ఆర్థిక వాటా 29 శాతానికే పరిమితమైందని వ్యాఖ్య
- ప్రపంచ ఆర్థిక నాయకత్వంలో మార్పులు అనివార్యమన్న రష్యా అధ్యక్షుడు
- బ్రిక్స్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కూటమిగా అభివర్ణించిన పుతిన్
- పాశ్చాత్య దేశాలు పోటీదారులను బలహీనపరుస్తున్నాయని ఆరోపణ
- రష్యాపై 30 వేలకుపైగా ఆంక్షలు విధించారన్న పుతిన్
- ఆంక్షలున్నా రష్యా ఆర్థిక వృద్ధి కొనసాగుతోందని వెల్లడి
- మోదీ--పుతిన్ భేటీలో ఉక్రెయిన్ సంక్షోభం, ద్వైపాక్షిక అంశాలపై చర్చ

# విబేధాలు పరిష్కరించుకుందాం

- జిన్‌పింగ్ ఇండియా టూర్ వేళ బీజింగ్ పిలుపు
- బ్రిక్స్ సమ్మిట్ కోసం భారత్‌కు చైనా అధ్యక్షుడు
- నేడు ప్రధాని మోడీతో ద్వైపాక్షిక సమావేశం
- బ్రిక్స్ గ్లోబల్ సౌత్‌కు కీలక వేదికగా మారిందన్న చైనా
- ఏడేండ్ల తర్వాత భారత్‌కు వస్తున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్




02



# 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోదీ

- సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి
- అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్ అభియాన్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వెల్లడి

హైదారాబాద్,
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా మరింత చేరువ కావడం, అలాగే పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

-మిగతా 2 లో




02

## దేశవ్యాప్తంగా నిలిచిన బ్యాంకింగ్ సేవలు

- 5 రోజుల పనిదినాల కోసం బ్యాంకు ఉద్యోగుల సమ్మె
- బ్రాంచ్‌లు మూత.. క్యాష్ డిపాజిట్లు, విత్‌డ్రాల్స్ బంద్
- నిలిచిపోయిన చెక్కు క్లియరెన్సులు
- సమ్మెలో ఉద్యోగులతో పాటు అధికారులు
- పీఎస్‌బీల్లో సుమారు 8 లక్షల మంది సిబ్బంది
- రూ.4 లక్షల కోట్ల విలువైన చెక్కులు పెండింగ్‌లో
- ట్రెజరీ కార్యకలాపాలు సైతం నిలిపివేత
- కొన్ని రాష్ట్రాల్లో ఏటీఎంలలో నిండుకున్న నగదు
- హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్‌బ్యాంకుల్లో కొనసాగిన సేవలు
- డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలకు అంతరాయం లేదు
- ప్రతి శనివారం సెలవు ఇవ్వాలని ఉద్యోగ సంఘాల డిమాండ్
- సోమవారం నుంచి శుక్రవారం వరకు అదనంగా 40 నిమిషాల పని

## చెత్త నిర్మూలనలో ఒంగోలు నగరపాలక సంస్థ 'గ్రీన్ గోల్డ్' రికార్డు..

-కలెక్టర్ పి. రాజా బాబు ప్రెజెంటేషన్‌పై సీఎం చంద్రబాబు ప్రశంసల వర్షం
-ప్రకాశం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం



04

## మరో ఉద్యమానికి బీఆర్ఎస్
# సన్నద్ధం

**రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు సమాయత్తం**

- సాగునీటి ప్రాజెక్టుల వారీగా ఉద్యమాలు
- హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్‌పై పోరాటాలు
- ఫీజురియంబర్స్ మెంట్, 22ఏ, రైతాంగ సమస్యలే కీలకం
- కాంగ్రెస్ డిక్లరేషన్లు ప్రకటించిన ప్రాంతాల్లోనే బహిరంగ సభలు
- రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్న గులాబీ దళపతి కేసీఆర్

హైదరాబాద్,
రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలే లక్ష్యంగా, ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీఆర్ఎస్ మరో ఉద్యమానికి సిద్ధం అవుతున్నది. రాష్ట్రవ్యాప్త ఆందోళనలతో పాటు క్షేత్ర స్థాయి పోరాటాలకు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నది. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో మాట్లాడే అవకాశాలు లేకుండా ప్రభుత్వం చేసిన దాడులు, సస్పెండ్ అంశాలను తీవ్రంగా పరిగణిస్తూ పోరాటాలకు సన్నద్ధం అవుతోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజాక్షేత్రంలోకి బీఆర్ఎస్ వెళ్లనుంది. కాంగ్రెస్ డిక్లరేషన్లు ప్రకటించిన ప్రాంతాల్లోనే బహిరంగ సభలు ఏర్పాటు చేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఉద్యమ ఎజెండాను బీఆర్ఎస్ రూపకల్పన చేస్తున్నది. గులాబీ అధినేత కేసీఆర్ తలపెట్టిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సందర్శన

-మిగతా 2 లో



## భూకంపాన్ని సృష్టించిన ఇజ్రాయెల్..

**-హెజ్బొల్లా టన్నెల్‌పై ఇజ్రాయెల్ దాడి.. 4.1 తీవ్రతతో భూకంపం**
**-బాంబుల తీవ్రతతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ ప్రకంపనలు**
**-భూకంపంగా నమోదైన ప్రకంపనలు.. 4.1 తీవ్రతగా గుర్తింపు**
**-దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనల ప్రభావం**
**-అలి అల్ తాహెర్ రిడ్జ్‌లో హెజ్బొల్లా స్థావరంపై దాడి**
**-భారీ దాడితో టన్నెల్ పూర్తిగా కూల్చివేత**
**-దాడిని ధ్రువీకరించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు**
**-ఇరాన్ నిధులతో నిర్మించిన స్థావరాలను ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్**



నేటి టెక్నాలజీ యుగంలో బాంబు దాడులు ఎంత తీవ్రంగా ఉంటాయో చెప్పేందుకు ఈ దాడి ఒక ఉదాహరణ. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడి.. ఏకంగా భారీ భూంకపాన్ని సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్ని లెబనాన్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. భూకంప తీవ్రత 4.1గా నమోదైనట్లు అమెరికాకు చెందిన జియోలాజికల్ సర్వే సంస్థ వెల్లడించింది.లెబనాన్‌లో హెజ్బొల్లా ఉగ్ర సంస్థకు చెందిన స్థావరాలు ఉన్న సంగతి తెలిసిందే. వీటిపై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. తాజాగా అలి అల్ తాహెర్ రిడ్జ్ ప్రాంతంలోని హెజ్బొల్లాకు చెందిన ఒక టన్నెల్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడికి పాల్పడింది. ఈ భారీ దాడితో ఆ టన్నెల్ కూలిపోయింది. ఇదే సమయంలో బాంబు తీవ్రత కారణంగా చుట్టుపక్కల ప్రకంపనలు వచ్చాయి. దీని కారణంగా స్థానికంగా భూకంపం నమోదైంది. ఈ భూకంపం తీవ్రత 4.1గా ఉన్నట్లు అమెరికా సంస్థ తెలిపింది.దక్షిణ లెబనాన్‌లోని నబాతే సహా అనేక ప్రాంతాల్లో ప్రకంపనలు కనిపించినట్లు వెల్లడించింది. లెబనాన్‌పై జరిపిన ఈ దాడిని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ శాఖ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ కూడా అంగీకరించారు. దశాబ్దాల క్రితం ఇరాన్ నిధులతో నిర్మించిన తీవ్రవాద స్థావరాల్ని ధ్వంసం చేసినట్లు వారు ప్రకటించారు. ఈ ప్రాంతంపై పట్టు సాధించినట్లు చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో కూడా విడుదలైంది.

## బ్రిక్స్‌దే పైచేయి..

న్యూఢిల్లీ,



ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా దాదాపు 40 శాతానికి చేరగా.. జీ7 దేశాల వాటా 29 శాతానికే పరిమితమైందని తెలిపారు. ప్రపంచ ఆర్థిక నాయకత్వంలో మార్పులు అనివార్యమని పేర్కొన్నారు.న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ వ్యాపార సదస్సులో పుతిన్ మాట్లాడుతూ.. బ్రిక్స్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కూటమిగా అభివర్ణించారు. భారత్ సహా సభ్య దేశాల ఆర్థిక ప్రభావం పెరుగుతోందని, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాశ్చాత్య దేశాలు పోటీదారులను బలహీనపరిచేందుకు ఆంక్షలను ఉపయోగిస్తున్నాయని ఆరోపించారు. రష్యాపై 30 వేలకుపైగా ఆంక్షలు విధించినప్పటికీ తమ దేశ ఆర్థిక వృద్ధి కొనసాగుతోందని తెలిపారు.

మోదీ--పుతిన్ భేటీ

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్ దాదాపు 45 నిమిషాలపాటు సమావేశమయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, భారత్--రష్యా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఉక్రెయిన్ సమస్యకు చర్చలు, దౌత్యమే ఏకైక మార్గమని మోదీ పునరుద్ఘాటించారు. రక్షణ, ఇంధనం, వాణిజ్యం, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించడంపైనా ఇరువురు నేతలు చర్చించారు.

## విభేధాలు పరిష్కరించుకుందాం

**-జిన్‌పింగ్ ఇండియా టూర్ వేళ బీజింగ్ పిలుపు**
**-బ్రిక్స్ సమ్మిట్ కోసం భారత్‌కు చైనా అధ్యక్షుడు**
**-నేడు ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సమావేశం**




**బీజింగ్**

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు, ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చల కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు రానున్న నేపథ్యంలో బీజింగ్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, చైనాలు తమ మధ్య ఉన్న విభేదాలను సరిగ్గా పరిష్కరించుకోవాలని చైనా విదేశాంగ శాఖ పిలుపునిచ్చింది. ఇరు దేశాల సంబంధాలను వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్పథంతో ముందుకు తీసుకెళ్లాలని కోరింది. మోదీ--జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశంపై మీడియా ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పందిస్తూ.. ఇరు దేశాల నాయకుల వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో సంబంధాలను కొనసాగిస్తామని తెలిపారు. పొరుగు దేశాలతో స్నేహపూర్వక, పరస్పర సహకార సంబంధాలను కొనసాగించేందుకు భారత్‌తో కలిసి పనిచేయడానికి చైనా సిద్ధంగా ఉందన్నారు. కజాన్, టియాంజిన్‌లో జరిగిన సమావేశాల తర్వాత వరుసగా మూడో ఏడాది ఇరువురు నేతలు భేటీ కానున్నారని పేర్కొన్నారు.

బ్రిక్స్ కీలక వేదిక

వర్ధమాన ఆర్థిక వ్యవస్థలు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఐక్యత, సహకారానికి బ్రిక్స్ కీలక వేదికగా మారిందని మావో నింగ్ అన్నారు. బహుళపక్షవాదం, న్యాయం, సమ్మిళితత్వం, ఉమ్మడి అభివృద్ధికి బ్రిక్స్ కట్టుబడి ఉందని తెలిపారు. గ్లోబల్ సౌత్‌లో బ్రిక్స్ కీలక శక్తిగా ఎదుగుతోందని పేర్కొన్నారు.

ఏడేళ్ల తర్వాత భారత్‌కు

జిన్‌పింగ్ చివరిసారిగా 2019లో భారత్‌కు వచ్చారు. చెన్నై సమీపంలోని మామల్లపురంలో ప్రధాని మోదీతో అనధికారిక సమావేశంలో పాల్గొన్నారు. 2020లో గల్వాన్ ఘర్షణల తర్వాత భారత్--చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ఏడేళ్ల తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోదీ

**మొదటి తరువాయి**

అభియాన్ ఆరంభ రోజైన సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' పేరిట రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి ప్రధానమంత్రికి శుభాకాంక్షలు తెలియజేయాలని రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను నేరుగా బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ఫలాలను పూర్తి పారదర్శకంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విప్లవంతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర రుణాల ద్వారా చేతివృత్తిదారులు, వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూతనిస్తున్నామని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే 'మేరే సప్నో కా భారత్', 'సేవా కీ కహానీ', 'సేవా జ్యోతి కలశ్ యాత్ర', 'సుశాసన్ సేవా సంవాద్' వంటి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, మోదీ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేస్తామని పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా నిలిచిన బ్యాంకింగ్ సేవలు




**న్యూఢిల్లీ:**

దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో బ్యాంకింగ్ సేవలు నిలిచిపోయాయి. వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. దీంతో పలు ప్రభుత్వ బ్యాంకుల్లో బ్రాంచ్ కార్యకలాపాలు, నగదు లావాదేవీలు, చెక్కు క్లియరెన్సులు నిలిచిపోయాయి. అయితే హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ వంటి ప్రైవేట్ బ్యాంకుల్లో సేవలు కొనసాగుతున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలు యథావిధిగా పనిచేస్తున్నాయి.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దూకుడు

**-భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం**
**-4 దేశాలతో మొదలైన కూటమి.. నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరణ**
**-ప్రపంచ జనాభాలో దాదాపు సగం**
**-ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతు వాటా**
**-వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికతలో సహకారానికి కొత్త అవకాశాలు**
**--బ్రిక్స్ ద్వారా ప్రపంచానికి భారత్ చేరువవుతోందన్న ప్రధాని మోడీ**

లిన్యూఢిల్లీ:లి ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యం పెరుగుతున్న వేళ.. బ్రిక్స్ వేదికపై భారత్ తన స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తోంది. న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశాల సందర్భంగా శు క్రవారం నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల పాత్ర, భారత్ సాధిస్తున్న ఆర్థిక ప్రగతి, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సరఫరా గొలుసు వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. బ్రిక్స్ కేవలం ఒక అంతర్జాతీయ కూటమి కాదని.. ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తోందని మోడీ స్పష్టం చేశారు. ప్రస్తుతం విస్తరించిన బ్రిక్స్ కుటుంబం ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి ప్రాతినిధ్యం



వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2006లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా దేశాలతో ప్రారంభమైన ఈ ఆలోచన.. తర్వాత దక్షిణాఫ్రికా చేరికతో బ్రిక్స్ గా మారింది. 2024 నుంచి ఈ కూటమి మరింత విస్తరించింది. ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ వంటి దేశాలు సభ్యులుగా చేరగా, 2025లో ఇండోనేషియా కూడా పూర్తి సభ్యత్వం పొందింది. ప్రస్తుతం 11 పూర్తి సభ్య దేశాలతో పాటు 10 భాగస్వామ్య దేశాలతో విస్తరించిన కుటుంబంగా బ్రిక్స్ ఎదిగింది. అందుకే మోడీ దీనిని '21 దేశాల కుటుంబం'గా అభివర్ణించారు. బ్రిక్స్ విస్తరణ వెనుక ఉన్న అసలు బలం దాని జనాభా, ఆర్థిక సామర్థ్యం. 11 సభ్య దేశాలు మాత్రమే కలిపినా ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. కొనుగోలు శక్తి సమానత్వం (పీపీపీ) ఆధారంగా ప్రపంచ జీడీపీలో సుమారు 40 శాతం వాటా బ్రిక్స్ దేశాలదే. ప్రపంచ వాణిజ్యంలోనూ ఈ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోంది. 2003లో బ్రిక్స్ దేశాల సరుకుల ఎగుమతులు సుమారు 900 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024 నాటికి అవి దాదాపు 6 ట్రిలియన్ డాలర్లకు చేరాయి. ప్రపంచ ఎగుమతుల్లో బ్రిక్స్ వాటా కూడా దాదాపు రెట్టింపై 24 శాతానికి చేరిందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. భారత్‌కు బ్రిక్స్ కేవలం దౌత్య వేదిక కాదు. ఇది వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ఇంధన భద్రత, సరఫరా గొలుసులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వంటి రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించే వేదికగా మారుతోంది. బ్రిక్స్ దేశాలతో భారత్ వాణిజ్యం కూడా గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా చైనా, రష్యా, యూఏఈ, ఇరాన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి దేశాలతో భారత్‌కు వాణిజ్య, ఇంధన, పెట్టుబడి సంబంధాలు ఉన్నాయి. మోడీ ప్రసంగంలోని ప్రధాన సందేశం కూడా ఇదే. బ్రిక్స్ ద్వారా భారత్ ప్రపంచంతో మరింత బలమైన ఆర్థిక అనుసంధానాన్ని ఏర్పరుచుకుంటోంది. భారతదేశం తన మార్కెట్, తయారీ సామర్థ్యం, డిజిటల్ మౌలిక వసతులు, స్టార్టప్ వ్యవస్థ, సాంకేతిక నైపుణ్యాలను బ్రిక్స్ దేశాలతో అనుసంధానించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యుద్ధాలు, వాణిజ్య ఆంక్షలు, సుంకాలు, సరఫరా గొలుసుల అంతరాయాలు కొనసాగుతున్న సమయంలో బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్య సహకారం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. బ్రిక్స్ ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకు గవర్నర్లు కూడా అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లో సంస్కరణలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (×వీఖీ), ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం ఉండాలని వారు కోరారు.

## కులగణన ఒక 'ఎక్స్‌రే'

**మొదటి తరువాయి**

నెలకొన్న అసమానతలను సరిచేయాలంటే ముందుగా వాటి తీవ్రతను, స్వభావాన్ని తెలుసుకోవాల్సి ఉంటుందని, అందుకు కులగణన ఎంతో కీలకమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించిందని భట్టి తెలిపారు. రాష్ట్రంలో ఏ కులానికి ఎంత జనాభా ఉంది, వారి వృత్తులు ఏమిటి, ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది, ఎంతమంది చదువుకున్నారు, ఎంతమంది ఉద్యోగాల్లో ఉన్నారు, ఎంతమంది నిరుద్యోగులు, భూమి ఉన్నవారు ఎంతమంది, లేనివారు ఎంతమంది వంటి అనేక అంశాలను కూలంకషంగా సేకరించామని చెప్పారు. ప్లానింగ్ శాఖను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ సీఎంగా తాను ప్రతిరోజూ ఈ ప్రక్రియను సమీక్షిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వేను నిర్వహించామని తెలిపారు. తెలంగాణలో నిర్వహించిన ఈ సర్వే దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్ష సభ్యులు సైతం అభినందించారని గుర్తుచేశారు.

?దేశమంతా తెలంగాణ మోడల్ కావాలి తెలంగాణలో జరిగిన సర్వే తరహాలో దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి డిమాండ్ చేస్తోందని భట్టి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి పార్లమెంట్‌లోని వివిధ పార్టీల నాయకులతో పాటు ప్రధానమంత్రిని కూడా కలిసి దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని విజ్ఞప్తి చేశారని చెప్పారు. మంత్రులు కూడా ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారని వివరించారు. అయినప్పటికీ కేంద్రం నుంచి ఆశించిన విధంగా స్పందన రాకపోవడంతో ఢిల్లీలో అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి సమావేశం నిర్వహించి, తెలంగాణలో అమలు చేసిన విధానాన్ని వివరించామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో కులగణన నిర్వహించాలని కోరామని చెప్పారు. ?జనగణన నిర్వహించే సమయంలోనే కులగణనను కూడా అందులో చేర్చుతామని అప్పట్లో కేంద్రం చెప్పిందని భట్టి గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో కులగణనను చేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జనగణనలో కులగణనను చేర్చాలని డిమాండ్ చేశారు. కులగణన లేకుండా దేశంలోని బలహీన వర్గాల వాస్తవ పరిస్థితులను ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. కులగణనను చేర్చకుండా ప్రజలను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. ?"కులగణన చేద్దామా? వద్దా? అనే విషయాన్ని బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలి. కులగణనకు అనుకూలమైతే సభ తరఫున కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రికి పిలుపునివ్వాలి. వ్యతిరేకమైతే అదే విషయాన్ని స్పష్టంగా చెప్పాలి" అని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో సర్వే జరిగిన విషయాన్ని అసెంబ్లీలోనే అభినందించి, ఇప్పుడు దేశంలో ఎక్కడా కులగణన జరగలేదని చెప్పడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. సమాజంలో ఆస్తులు, వనరులు అందరికీ సమానంగా అందడం లేదని భట్టి పేర్కొన్నారు. ఈ అసమానతలను తొలగించాలంటే ముందుగా సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవాల్సి ఉంటుందని అన్నారు. "సమాజం ఆరోగ్యంగా లేకపోతే ముందుగా ఎక్స్‌రే తీయాలి. వ్యాధిని నిర్ధారించాలి. ఆ తర్వాతే చికిత్స చేయాలి. సమాజంలో ఉన్న అసమానతలను గుర్తించే ఎక్స్‌రేనే కులగణన" అని భట్టి అభివర్ణించారు. కులగణన ద్వారా వివిధ సామాజిక వర్గాల వాస్తవ జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయని, ఆ సమాచారం ఆధారంగా సంక్షేమ, అభివృద్ధి విధానాలను రూపొందించవచ్చని అన్నారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు, వనరులు, అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా చేరేలా చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా తెలంగాణలో నిర్వహించిన తరహాలో సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే నిర్వహిస్తామని ప్రకటించారు. ఆ సర్వే ద్వారా దేశంలోని వివిధ సామాజిక వర్గాల వాస్తవ పరిస్థితులను తెలుసుకుని, వాటి ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తామని చెప్పారు. జనాభా ప్రాతిపదికన దేశ అభివృద్ధికి అవసరమైన నిధులు, వనరులు, అవకాశాలు, ఆస్తులు అందరికీ న్యాయంగా, సమానంగా చేరేలా విధానాలను అమలు చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## పాలనలో 'స్పీడ్' పెరగాల్సిందే


**మొదటి తరువాయి**

ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారి నుంచి వివరణ తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌ను ఆదేశించారు. పరిపాలనలో జవాబుదారీతనం ముఖ్యమని, ఐఏఎస్ అధికారుల పనితీరుపై 360 డిగ్రీల నివేదికను అందరి అభిప్రాయాలతో రూపొందిస్తామని తెలిపారు. కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించాలని, అప్పుడే పనితీరును మెరుగుపరుచుకోగలమని సూచించారు.

**నెల రోజుల్లో ఫైళ్లన్నీ ఆన్‌లైన్ లోకి మార్చాలన్న సీఎం**

ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, వేగం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. నెల రోజుల్లో అన్ని శాఖల దస్త్రాలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి మార్చాలని స్పష్టం చేశారు. ఈ గడువు తర్వాత భౌతిక (మాన్యువల్) ఫైళ్ల నిర్వహణను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఈ అంశంపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ, మంత్రులు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు.

క్షేత్రస్థాయి పర్యటనలతో సమస్యల పరిష్కారం




ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే దరఖాస్తులను ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. "జిల్లా స్థాయిలో కలెక్టర్లు, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు, మండల స్థాయిలో అధికారులు తరచుగా గ్రామాలకు వెళ్తే చాలా సమస్యలు అక్కడికక్కడే పరిష్కారమవుతాయి. ఇకపై ఈ పర్యటనల వివరాలను కూడా సమర్పించాలి" అని అన్నారు.

**సమస్యలు లేని సమాజం కోసం కృషి చేయాలని పిలుపు**

సమస్యలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడాలని ఆకాంక్షించారు. పనితీరు సరిగా లేని వారిని పక్కనపెట్టి, సమర్థంగా పనిచేసే వారిని గుర్తించి ప్రోత్సహించాలని స్పష్టం చేశారు.

గ్రామ, వార్డు సిబ్బందికి జాబ్ ఛార్ట్

స్వర్ణ గ్రామ,వార్డు కార్యాలయాల్లో సిబ్బందిపై పని భారాన్ని హేతుబద్ధీకరించాలని (రేషనలైజ్ చేయాలని) అధికారులను ఆదేశించారు. ఒకే ఉద్యోగిపై ఎక్కువ భారం మోపకుండా, అందరికీ సమంగా బాధ్యతలు అప్పగించేలా చూడాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామ సిబ్బందికి విధులను స్పష్టం చేస్తూ ఒక జాబ్ ఛార్ట్ సిద్ధం చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయానికి ఒక ఎలక్ట్రిక్ సైకిల్ అందించాలని కూడా సూచించారు.

## మరో ఉద్యమానికి బీఆర్ఎస్ సన్నాద్ధం

**మొదటి తరువాయి**

రూట్ మ్యాప్ రూపొందించడంతో పాటు లక్షలాది జనాల సమీకరణలో నిమగ్నమైంది. త్వరలో గులాబీ దళపతి, పార్టీ అధినేత రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యమ కార్యాచరణపై దిశా నిర్దేశం చేయనున్నారు.

ప్రాజెక్టుల వారీగా పోరుబాట

తెలంగాణ సాగుభూములు ఎండిపోతుంటే కృష్ణా, గోదావరి జలాలను రేవంత్ రెడ్డి ఆంధ్రాకు తరలిస్తున్నారని బీఆర్ఎస్ మండిపడుతోంది. ప్రాజెక్టుల వారీగా ఆందోళనలు చేసేందుకు ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కాళేశ్వరం 7వ బ్లాక్ 2 పిల్లర్లు కుంగిపోతే వాటిని పైసా ఖర్చు లేకుండా పునరుద్ధరించేందుకు ఎల్ అండ్ టీ ముందుకు వచ్చినా కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ ప్రాజెక్టుల గేట్లు ఎత్తి ఆంధ్రాకు గోదావరి జలాలను తరలించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా పరిగణిస్తున్నది. బీఆర్ఎస్ పాలనలో కోటి 25 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి రికార్డు స్థాయిలో పంటలు పండితే రేవంత్ రెడ్డి పాలనలో లక్షల ఎకరాలకే పరిమితం కావడం పట్ల బీఆర్ఎస్ మండిపడుతూ రైతు ఉద్యమాలను ఈ సమావేశంలో ఖరారుచేయనున్నట్లు తెలిసింది. ప్రధానంగా సాగునీరు, రైతుబంధు, రైతుబీమా, కౌలు రైతులకు ఆర్థిక సహాయం అంశాలపై రైతాంగ పోరాటాలకు నడుంబిగించే అవకాశముంది.

గ్రామ స్థాయిలో ఉద్యమాలు

మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించిన చెరువులను పడవు పెట్టడంతో భూగర్భ జలాలు అడుగుంటి బొరుబావులు అందె 250 టీఎంసీల నీరు అందుకపోవడం తో 3లక్షల ఎకరాల పంటలు ప్రశార్నకమయ్యా యని బీఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేస్తూ చెరువుల పరిరక్షణకోసం గ్రామీణ స్థాయిలో ఉద్యమాలను రూపొందించేందుకు బీఆర్ఎస్ యోచిస్తున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 16లక్షల ప్రభుత్వ భూములు నిషేధిత జాబితాలో ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం 22ఏ తీసుకువచ్చి కోటీ 16 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి తరతరాలుగా ప్రజల అధీనంలో ఉన్న భూములను ఆక్రమిస్తున్నందని, దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త ఆందోళనలపై కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నట్లు నాయకులు చెబుతున్నారు. సుదీర్ఘ విరామం అనంతరం జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కేసీఆర్ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడంతో పాటు ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్ట ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్య, ప్రభుత్వం ప్రకటించిన రెండులక్షల ఉద్యోగాల నియామకాలపై బీఆర్ఎస్ యువజన పోరాటాలకు పదును పెట్టనున్నట్లు తెలిసింది. అలాగే ఫీజు రియంబర్స్ మెంట్, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు, ఉపాధి హామీ, నిరుద్యోగం అంశాలపై పోరుబాట పట్టేందుకు కార్యాచరణ రూపకల్పన జరగనుంది. డిసెంబర్ వరకు ప్రజా ఉద్యమాలు నిర్వహించి అనంతరం పాదయాత్రల కార్యాచరణ రూపొందించేందుకు బీఆర్ఎస్ యోచిస్తున్నది. ఇప్పటికే 2027లో పాదయాత్రలు చేయనున్నట్లు కేటీఆర్ ప్రకటించడంతో ఈ అంశం చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# జలసాధన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

**- టి జి శ్రీనివాస్, పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేపీసీ షాద్ నగర్ కన్వీనర్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :**
నాగర్ కర్నూల్ పట్టణంలోని గాంధీ పార్క్‌లో సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించనున్న జలసాధన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ షాద్ నగర్ కన్వీనర్ టి జి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపు నిర్వహించనున్న జలసాధన సత్యాగ్రహ దీక్షకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, రైతులు, మేధావులు, తెలంగాణ ఉద్యమకారులను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీ సమస్య కాదని, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలందరి సమస్య అని ఆయన అన్నారు. పాలమూరు ప్రాంతానికి రావాల్సిన సాగునీటిని కాపాడుకోవడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయించుకోవడం కోసం ప్రజలందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నీటిని నల్లగొండ వైపు మళ్లించే విధంగా ఉన్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమలు జరిగితే పాలమూరు ప్రాంతానికి సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి, జిల్లాను సస్యశ్యామలం చేసే వరకు అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో నిరంతరం ఉద్యమిస్తామని టీజీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. కాబట్టి రేపు నాగర్ కర్నూల్ పట్టణంలోని గాంధీ పార్క్‌లో నిర్వహించే జలసాధన సత్యాగ్రహ దీక్షకు రైతులు, మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.....

# టీకా కేవలం ఇంజక్షన్ కాదు.. ఆరోగ్యానికి రక్షణ కవచం

**- విద్యార్థులకు డీపీటీ, టీడీ టీకాలపై అవగాహన**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :**
విద్యార్థుల్లో వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించడంతో పాటు వ్యాధుల నుంచి రక్షణ కల్పించే ఉద్దేశంతో షాద్‌నగర్‌లోని శ్రీనివాస కాలనీ ప్రాథమిక పాఠశాలలో డీపీటీ, టీడీ టీకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ 'సి' ఆధ్వర్యంలో ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారి డాక్టర్ ముస్తాకిన్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు విద్యార్థులకు డీపీటీ, టీడీ టీకాల ప్రాధాన్యతను వివరించారు. డీపీటీ టీకా ద్వారా డిఫ్తీరియా, కోరింత దగ్గు, టెటనస్ వంటి తీవ్రమైన వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. డిఫ్తీరియా ప్రధానంగా గొంతు, శ్వాసనాళాలను ప్రభావితం చేసే తీవ్రమైన అంటువ్యాధి అని, కోరింత దగ్గు చిన్నారుల్లో దీర్ఘకాలికంగా తీవ్రమైన దగ్గుకు కారణమవుతుందని వివరించారు.
టెటనస్ గాయాల ద్వారా శరీరంలోకి ప్రవేశించే బ్యాక్టీరియా వల్ల వచ్చే తీవ్రమైన వ్యాధి అని, కండరాలు బిగుసుకుపోవడం, దవడ కదలకపోవడం, తీవ్రమైన కండరాల సంకోచాలు వంటి సమస్యలకు దారితీసే అవకాశం ఉందని చెప్పారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందుగానే టీకా తీసుకుని రక్షణ పొందడం ఉత్తమమని సూచించారు. టీకా తీసుకున్న ప్రదేశంలో స్వల్ప నొప్పి, వాపు, ఎర్రబడటం లేదా తేలికపాటి జ్వరం రావచ్చని, సాధారణంగా వీటికి భయపడాల్సిన అవసరం లేదని విద్యార్థులకు వివరించారు. టీకా అనంతరం ఏవైనా అసాధారణ లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఐదేళ్ల వయస్సు గల 10 మంది విద్యార్థులకు డీపీటీ టీకా, పదేళ్ల వయస్సు గల 16 మంది విద్యార్థులకు టీడీ టీకా అందించినట్లు హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు తెలిపారు.
"టీకా అనేది కేవలం ఒక ఇంజక్షన్ కాదు.. మన ఆరోగ్యానికి రక్షణ కవచం" అని ఆయన విద్యార్థులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారి డాక్టర్ ముస్తాకిన్ అహ్మద్, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయులు లక్ష్మీదేవమ్మ, వనజ, ధనలక్ష్మి, మాధవచారి, ఏఎన్ఎంలు రమాదేవి, కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్ అరెస్టు

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :**
కేశంపేట్ మండల పోలీసులు రాష్ట్ర అధ్యక్షుడు, సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రాంబాల్ నాయక్ అరెస్టు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి కుల పోరాట సమితి కార్యకర్తలను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ ఉన్నాం ,లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఈరోజు ముందస్తుగా అరెస్టు చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవాత్ రాంబల్ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన 12 హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుపై వెయ్యి రోజులు దాటిన ఇప్పటివరకు ఒక్క ఆమెని అమలకు చేరుకోవడం దురదృష్టకరమని అన్నారు అదేవిధంగా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల సర్టిఫికెట్లు ఇప్పియాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని అదే విధంగా గ్రామపంచాయతీలకు మీరు ఇస్తామన్న సంవత్సరానికి 25 లక్షల రూపాయలు లతో ఇప్పటివరకు బకాయి పడ్డ 75 లక్షల రూపాయలు తక్షణమే ప్రతి గ్రామ పంచాయతీల చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాబోయే ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించి జయంతి ఉత్సవాలకు వంద కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సేవాలాల్ మహారాజ్ విగ్ర హం మరియు మందిరాన్ని హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 100 ఎకరాల భూమి కేటాయించి 1000 కోట్ల రూపాయలతో సేవాలాల్ మహారాజ్ మీరే మాత మందిరాలను నిర్మించి పర్యటక కేంద్రంగా కేటాయించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జీవో 641 వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేనియెడల ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన ట్టే లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ఏదో ఉపాధ్యాయులు తక్షణమే మీరు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనియెడల ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని ఆస్తులు చేసిన ఉద్యమాన్ని ఆపే పరిస్థితి లేదని రాంబాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాబోయే రోజుల్లో ప్రజలను చైతన్యపరిచి మరిన్ని ఉద్యమాలను నిర్మిస్తామని రాంబల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్ విసిరారు ఇలాంటి పిరికి మారిన చర్యలు మానుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర జిల్లా మండల నాయకులను అదేవిధంగా గిరిజన విద్యార్థి సంఘం నాయకులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# దాతల సహకారంతో మిట్టకోడూర్ పాఠశాల అభివృద్ధి

**పాఠశాలకు లైబ్రరీ, పుస్తకాలు, రాక్స్ పంపిణీ.**
**దాతల సేవలు చిరస్మరణీయం: ఎంఈఓ అంజయ్య,**






**జర్నలిస్ట్ డైరీ పరిగి సెప్టెంబర్ 11:-**
పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రగతికి దాతల సహకారం ఎంతో అవసరమని పరిగి మండల విద్యాధికారి (ఎంఈఓ) అంజయ్య పేర్కొన్నారు. గురువారం పరిగి మండలంలోని మిట్టకోడూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎండీ ఉస్మాన్ అలీ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 'రీడింగ్ అండ్ అకాడమిక్ ఇంప్రూవ్‌మెంట్ త్రూ స్కూల్ లైబ్రరీ ఎడ్యుకేషన్' (SRT) సంస్థ వ్యవస్థాపకులు రమ్య, తన్వి కొడాలి పాఠశాలకు అవసరమైన లైబ్రరీ పుస్తకాలు, పుస్తకాల రాక్స్, బోధనోపకరణాలు (TLM) మరియు విద్యార్థులకు కథల పుస్తకాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ.. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సహాయ సహకారాలు అందించడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందన్నారు.
అనంతరం గ్రామ సర్పంచ్ పి. మాణిక్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపయోగపడే కథల పుస్తకాలు, లైబ్రరీ సామగ్రి సమకూర్చడం అభినందనీయమని, దాతల సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని కొనియాడారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అనితారాణి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారని తెలిపారు.
అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలకు అండగా నిలిచిన దాతలను ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లేశం, ఉపాధ్యాయులు ఎ. కృష్ణయ్య, ఎన్. నర్సింలు, రాజు, కవిత, ఎంఆర్‌సీ సిబ్బంది శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో 22 మంది బాధిత కుటుంబాలకు రూ. 14,91,300 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన

**- పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.**





**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 14,91,300/- పదు నాలుగు లక్షల తొంభై ఒక వేల మూడు వందల రూపాయల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను 22 మంది బాధిత కుటుంబాలకు అందచేసిన ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా అండగా నిలుస్తుందని తెలియచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, జంగయ్య యాదవ్, చంద్రారెడ్డి , ఇబ్రహీం, జిల్లా గణేష్,క్రాంతి ,మల్లయ్య , గోపాల్, శివ సాగర్, సల్లాఉద్దీన్ , సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేకు రైతులు సహకరించాలి

**మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్**



**ఆమనగల్లు, సెప్టెంబర్11**
డిజిటల్ క్రాప్ సర్వేకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వేను ఆయన పరిశీలించారు. మీ విలేజ్ లో చేపడుతున్న సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. పంట వివరాల నమోదు ప్రక్రియ ఈ నెల 30 చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాప్ సర్వే సూపర్ వైజర్ స్రవంతి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరానే ప్రధాన లక్ష్యం

**-ఎపిసిపిడీసీఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి**
**-మార్కాపురం సర్కిల్ పని తీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించిన సిఎండి**



**మార్కాపురం, జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి అధ్యక్షతన మార్కాపురం సర్కిల్ అధికారులు, సిబ్బంది పని తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ సరఫరా నాణ్యత, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ వసూళ్లు, లైన్ లాస్ తగ్గింపు, విద్యుత్ చౌర్యం నియంత్రణ, విద్యుత్ భద్రత, లైన్‌లు మరియు ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, వర్షాకాల అత్యవసర సన్నద్ధత, సబ్‌స్టేషన్లు, ఫీడర్ల పనితీరు, విద్యుత్ అంతరాయాల నియంత్రణ, పీక్ డిమాండ్ నిర్వహణ తదితర అంశాలపై సవివరంగా సమీక్షించారు.

**ఈ సందర్భంగా సిఎండి పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ...**

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పుడు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, విద్యుత్ పంపిణీ వ్యవస్థలో లోపాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

**విద్యుత్ అంతరాయాలపై ప్రత్యేక దృష్టి...**

విద్యుత్ సరఫరాలో అంతరాయాలను కనిష్ట స్థాయికి తీసుకురావాలని, తరచూ ట్రిప్పింగ్‌కు గురయ్యే ఫీడర్లు, ఓవర్‌లోడ్ అవుతున్న ట్రాన్స్‌ఫార్మర్లు, బలహీనంగా ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి ముందస్తు నిర్వహణ చర్యలు చేపట్టాలని సిఎండి సూచించారు. సబ్ స్టేషన్లు, ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ సరఫరా నాణ్యతను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.

**పీక్ డిమాండ్‌కు అనుగుణంగా ముందస్తు చర్యలు..**

విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో పీక్ అవర్స్‌లో ఎటువంటి అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని సూచించారు. అధిక లోడ్ ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట లోడ్ బ్యాలెన్సింగ్, అదనపు సామర్థ్యాల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ వంటి చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు.

**పిఎం సూర్య ఘర్ పథకాలపై సమీక్ష**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పిఎం సూర్య ఘర్ -- ముఫ్త్ బిజ్లీ యోజన, పిఎం కుసుమ్ సబ్ స్టేషన్ల నిర్మాణం, ఫీడర్ బలోపేతం తదితర పథకాల అమలు పురోగతిని సిఎండి సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పథకాల అమలులో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

**1912 ద్వారా కొత్త విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు**

వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సేవలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ దిశగా తీసుకెళ్తున్నామని సిఎండి తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుల నమోదు, సేవలకు సంబంధించిన సమాచారం, వినియోగదారుల సమస్యల పరిష్కారంలో 1912 సేవలు సమర్థవంతంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు.
ఇప్పుడు అదే వేదిక ద్వారా నూతన విద్యుత్ సర్వీస్ కనెక్షన్ దరఖాస్తులను కూడా స్వీకరించే విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వినియోగదారులకు మరింత సౌలభ్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సేవపై మార్కాపురం సర్కిల్ పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి వినియోగదారునికి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఈ-సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్న సిఎండి**

వినియోగదారులు కొత్త విద్యుత్ సర్వీస్ కనెక్షన్ కోసం ఇకపై ఈ-సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదని సిఎండి తెలిపారు. ఏపీసిపిడీసీఎల్ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఇంటి నుంచే సులభంగా కొత్త విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

**వర్షాకాలంలో విద్యుత్ భద్రతకు ప్రాధాన్యం**

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని రకాల భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని సిఎండి ఆదేశించారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు, విద్యుత్ స్తంభాల పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని సూచించారు. విద్యుత్ సిబ్బంది విధి నిర్వహణ సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, వ్యక్తిగత రక్షణ పరికరాలను వినియోగిస్తూ పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజలు కూడా తెగిపోయిన విద్యుత్ తీగలు, తడిసిన విద్యుత్ పరికరాలు, నీట మునిగిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

**రెవెన్యూ వసూళ్లు, లైన్ లాస్ తగ్గింపుపై ప్రత్యేక దృష్టి**

రెవెన్యూ వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించాలని, పెండింగ్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సిఎండి సూచించారు. అదే సమయంలో సాంకేతిక మరియు వాణిజ్య నష్టాలను తగ్గించేందుకు ఫీడర్ స్థాయిలో విశ్లేషణ నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అక్రమ విద్యుత్ వినియోగంపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**వ్యవసాయ విద్యుత్ సరఫరాపై పర్యవేక్షణ**

వ్యవసాయ రంగానికి అందిస్తున్న విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు తలెత్తకుండా ఫీడర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సీఎండీ సూచించారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను స్థానిక అధికారులు వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.

**వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యం**

వినియోగదారులకు పారదర్శకమైన, వేగవంతమైన మరియు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సిఎండి పి. పుల్లారెడ్డి ఆదేశించారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను కేవలం నమోదు చేయడం కాకుండా, వాటి పరిష్కార నాణ్యతను కూడా పర్యవేక్షించాలని తెలిపారు.
ప్రతి స్థాయిలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వినియోగదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

**గణేష్ మండపాల్లో విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యం**

వినాయకచవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న గణేష్ మండపాల్లో విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా మండపాలు ఏర్పాటు చేయాలని .మండపాల పైనుంచి విద్యుత్ తీగలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని .విద్యుత్ అలంకరణలకు నాణ్యమైన వైర్లు, స్విచ్‌లు, ప్లగ్‌లు మాత్రమే వినియోగించాలని,విద్యుత్ తీగలు తెగిపడినా, వేలాడుతున్నా వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఫైనాన్స్ ఎస్. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ టెక్నికల్ ఆవుల మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ హెచ్ ఆర్ టీవీఎస్ఎన్ మూర్తి, మార్కాపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కరీం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వెలిగొండ పునరావాస కాలనీల్లో వసతుల కల్పన వేగవంతం చేయాలి

**-తోకపల్లి, ఇడుపూరు-2 లే-అవుట్లను ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు.**
**-నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశం.**





**మార్కాపురం, జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్కాపురం సమీపంలోని తోకపల్లి, ఇడుపూరు–2 పునరావాస లేఅవుట్లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లే-అవుట్లలో అంతర్గత రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుదీకరణ, డ్రైనేజీ నిర్మాణాలు మరియు ఇతర ప్రాథమిక వసతుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. నిర్వాసితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను సత్వరమే అందుబాటు లోకి తీసుకురావాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి, ఆవాసాలను లబ్ధిదారులకు అందజేయడానికి చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ తనిఖీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు మార్కాపురం ఆర్డీవో వెంకట శివరామి రెడ్డి, వెలిగొండ ప్రాజెక్ట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ ఈ) అబుతాలిం, తదితరులు పాల్గొన్నారు.

## 8వ కలెక్టర్ల సమావేశంలో ప్రకాశం కలెక్టర్ ,ఎస్పీ లు



**అమరావతి,ఒంగోలు, ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 8వ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు,ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలోరాష్ట్ర సమగ్రాభివృద్ధి, పరిపాలనా సంస్కరణలు, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతితో పాటు, నేరాల నియంత్రణకు పోలీసు శాఖ తీసుకుంటున్న పటిష్ట చర్యలను జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, జిల్లాలో ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగించే దిశగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తు కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్ అవసరం లేదు

**-మంత్రి సవిత**
**-మాస్టర్ వీవర్ ఇచ్చే ధ్రువీకరణ పత్రం, వేతన వివరాలు ఇస్తే సరిపోతుందన్న సవిత**
**-బ్యాంక్ స్టేట్‌మెంట్ సేకరణలో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్న మంత్రి**
**-అర్హులైన నేతన్నలందరికీ పింఛన్లు ఇస్తామని హామీ**



**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 'నేతన్న భరోసా' పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో అత్యంత కీలకమైన నిబంధన నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంక్ ఖాతా సమర్పించాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్‌కు ప్రత్యామ్నాయంగా సంబంధిత మాస్టర్ వీవర్ (సొసైటీ/యజమాని) ఇచ్చే ధ్రువీకరణ పత్రంతో పాటు వేతన వివరాల పత్రాన్ని అందిస్తే సరిపోతుందని మంత్రి స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ల సేకరణలో అర్హులైన చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను గమనించి ప్రభుత్వం ఈ సులభతర నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ తప్పకుండా పింఛన్లు మంజూరు చేస్తామని, నేతన్నల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందోనని అన్నారు

## చెత్త నిర్మూలనలో ఒంగోలు నగరపాలక సంస్థ 'గ్రీన్ గోల్డ్' రికార్డు..

**-కలెక్టర్ పి. రాజా బాబు ప్రెజెంటేషన్‌పై సీఎం చంద్రబాబు ప్రశంసల వర్షం**
**-ప్రకాశం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం**



**ఒంగోలు, ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** విజయవాడలో శుక్రవారం నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ప్రకాశం జిల్లా ప్రతిపాదించిన వ్యర్థాల నిర్వహణ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో వినూత్నంగా అమలు చేస్తున్న "వేస్ట్ టు వెల్త్ - సర్క్యులర్ ఎకానమీ" ప్రాజెక్టులోని ప్రతి దశను ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ పి. రాజా బాబు సమగ్రంగా వివరించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక సంస్థలకు రాబడి సమకూర్చే దిశగా ప్రకాశం జిల్లా యంత్రాంగం సాధించిన ఈ విజయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించడమే కాకుండా, ఇతర జిల్లాలకు ఇదొక మార్గదర్శకమని కొనియాడారు.

**ఈ సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ...**

ఒంగోలు నగరంలో ప్రతిరోజూ ఉత్పత్తవుతున్న 125 టన్నుల వ్యర్థాల పూర్తి వివరాలను వెల్లడించారు. అందులో 87.5 టన్నుల తడి చెత్త, 25 టన్నుల పొడి చెత్త, 3.75 టన్నుల ప్రమాదకర వ్యర్థాలు మరియు 8.75 టన్నుల ఇనర్ట్ వ్యర్థాలు ఉంటాయి. డంపింగ్ యార్డ్ పై భారాన్ని తగ్గించేందుకు గాను బల్క్ వేస్ట్ జనరేటర్ల నుండి రోజుకు 3 టన్నులు, రైతు బజార్లు మరియు కొత్త కూరగాయల మార్కెట్ నుండి 8 టన్నులు, ఇళ్ల నుండి 76.5 టన్నులు, వాణిజ్య సముదాయాల నుండి 6 టన్నుల చొప్పున చెత్తను మూలం వద్దే వర్గీకరించి సేకరిస్తున్నామని అన్నారు. అలాగే, గతంలో కొండలా పేరుకుపోయిన 'లేగసీ వేస్ట్' నిర్మూలనలోనూ అసాధారణ పురోగతి సాధించి, జూన్ 2025 నుండి ఇప్పటివరకు సుమారు 1,85,691 మెట్రిక్ టన్నుల చెత్తను విజయవంతంగా క్లియర్ చేశామని, ప్రస్తుతం 1,37,090.5 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు.?సేకరించిన తడి చెత్తను రవాణా చేసి కంపోస్ట్ యార్డులో క్రషింగ్ ద్వారా బెడ్‌లుగా తయారు చేసిన తర్వాత,బయో విజార్డ్' అనే మైక్రో బయల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎంజైమ్‌లు, ఎస్సెన్షియల్ ఆయిల్స్ మరియు అవసరమైన పోషకాలతో కూడిన ఒక కిలో మైక్రోబ్స్ పౌడర్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి 8 గంటలు ఉంచడం ద్వారా జీవం పోసుకునే ఈ సూక్ష్మజీవులు తడి చెత్తను వేగంగా తినివేసి, పోషకాలతో కూడిన కంపోస్ట్‌గా మారుస్తాయని పేర్కొన్నారు. రూ. 12,800 విలువైన ఒక కేజీ పౌడర్‌తో 40 టన్నుల తడి చెత్తను ప్రాసెస్ చేసి 25 నుండి 28 టన్నుల నాణ్యమైన కంపోస్ట్‌ను తయారు చేయవచ్చని, ఇది దుర్వాసన మరియు ఈగల బెడదను పూర్తిగా నివారిస్తుందని వివరించారు.?ఈ విధంగా తయారుచేసిన ఆర్గానిక్ కంపోస్ట్‌ను ఒంగోలు నగరపాలక సంస్థ తరఫున (గ్రీన్ గోల్డ్) అనే పేరుతో బ్రాండింగ్ చేశామని తెలిపారు. కిలో రూ. 10 చొప్పున విక్రయించడం ద్వారా నెలకు రూ. 2.5 లక్షల నుండి రూ. 2.8 లక్షల వరకు ఆదాయం రాబడుతున్నామని పేర్కొన్నారు. ఈ ఎరువు నాణ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ బయో ఫెర్టిలైజర్ అండ్ ఆర్గానిక్ ఫెర్టిలైజర్ క్వాలిటీ కంట్రోల్ లాబొరేటరీ (నెల్లూరు) తో పాటు, కేంద్ర ప్రభుత్వ అగ్మార్క్ ఆమోదం పొందిన మహారాష్ట్రలోని 'నిఖిల్ అనలిటికల్ అండ్ రీసెర్చ్' సంస్థలు క్షుణ్ణంగా పరీక్షించి ధృవీకరించాయన్నారు. ప్రస్తుతం ఈ 'గ్రీన్ గోల్డ్' ఎరువును పైలట్ ప్రాజెక్ట్‌గా నగరంలోని పార్కులు, రోడ్డు డివైడర్లు, టెర్రస్ గార్డెనింగ్ మరియు సేంద్రీయ వ్యవసాయంలో పునర్వినియోగిస్తూ, చెత్త నుండి సంపద సృష్టిస్తూ విజయవంతంగా 'సర్క్యులర్ ఎకానమీ'ని అమలు చేస్తున్నామని కలెక్టర్ సభకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏవి కూడా ప్రెజంట్ చేశారు.

## డ్రోన్లతో వైద్యం, వ్యర్థాలతో సంపద..

# ఏపీ కలెక్టర్ల బెస్ట్ ఐడియాలు!

-8వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఉత్తమ పాలనా విధానాలపై ప్రజెంటేషన్లు

-అల్లూరి జిల్లాలో డ్రోన్లతో మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు

-చిత్తూరులో డిజిటల్ విద్య, బాపట్లలో ఆటిజం విద్యార్థులకు ప్రత్యేక స్కూల్

-వ్యర్థాలతో సంపద, భూసారం పెంపుపై ప్రకాశం, సత్యసాయి జిల్లాల ప్రాజెక్టులు

-క్రీడలు, వ్యవసాయంలోనూ అనంతపురం, కర్నూలు జిల్లాల నూతన ఆవిష్కరణలు



**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** రాష్ట్రంలో నిర్వహించిన 8వ కలెక్టర్ల సదస్సులో ఏడుగురు జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల్లో అమలు చేస్తున్న ఉత్తమ పాలనా విధానాలను ప్రజెంటేషన్ల ద్వారా వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో తాము చేపట్టిన వినూత్న కార్యక్రమాలను, వాటి ద్వారా సాధించిన సత్ఫలితాలను ఈ సదస్సులో వారు పంచుకున్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో...'ప్రాజెక్ట్ డ్రోన్'...

అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'ప్రాజెక్ట్ డ్రోన్' పేరుతో మారుమూల గిరిజన ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా అత్యవసర ఔషధాలు, రక్త నమూనాలను సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ నిశాంతి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే 20 వేల మందికి ప్రయోజనం చేకూరిందని తెలిపారు. అనంతపురం జిల్లాలో 'స్కూల్స్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్'అనంతపురం జిల్లాలో 'స్కూల్స్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్' ద్వారా గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో 'స్వర్ణ భవిత..

బాపట్ల జిల్లాలో 'స్వర్ణ భవిత' పేరుతో ఆటిజం బాధితులైన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా విద్య, వైద్యం, థెరపీ సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. చిత్తూరు జిల్లాలో 'ఒడిసి-డిజిటల్ స్కూల్ లెర్నింగ్'

చిత్తూరు జిల్లాలో 'ఒడిసి-డిజిటల్ స్కూల్ లెర్నింగ్' కార్యక్రమం కింద 22 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ఆధారిత డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ సుమిత్ కుమార్ వివరించారు.

కర్నూలు జిల్లాలో 'ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్'...కర్నూలు జిల్లాలో 'ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్' పద్ధతిలో తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లోనూ సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి వివరించారు. ఈ విధానంలో జిల్లాలో ఇప్పటికే 1.94 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోందని పేర్కొన్నారు.( పకాశం జిల్లాలో 'వేస్ట్ టూ వెల్త్' ప్రాజెక్టు ద్వారా...ప్రకాశం జిల్లాలో 'వేస్ట్ టూ వెల్త్' ప్రాజెక్టు ద్వారా వ్యర్థాల నుంచి 'గ్రీన్ గోల్డ్' బ్రాండ్‌తో సేంద్రియ ఎరువును తయారు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. సత్యసాయి జిల్లాలో 'పునర్జీవం' ప్రాజెక్టు...సత్యసాయి జిల్లాలో 'పునర్జీవం' ప్రాజెక్టు కింద బయోచార్‌తో భూసారాన్ని పెంచుతున్నామని, తద్వారా పర్యావరణాన్ని కాపాడుతున్నామని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వివరించారు.

## ఏపీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. రెండు డీఏలు విడుదల

-సెప్టెంబరు జీతంతో పెంచిన డీఏ

2025 జనవరి నుంచి 1.82 శాతం డీఏ అమలు

-2024 జులై నుంచి 2.73 శాతం డీఏ

-ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ ఉత్తర్వులు

-2028లో 1.82 శాతం డీఏ బకాయిలు

-పింఛనుదారులకూ ఇదే షెడ్యూల్‌లో బకాయిలు




**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రెండు డీఏలను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన డీఏలను సెప్టెంబరు నెల జీతంతో కలిపి చెల్లించాలని ఆదేశించింది. 2025 జనవరి 1 నుంచి అమల్లోకి2025 జనవరి 1 నుంచి 1.82 శాతం డీఏ అమల్లోకి రానుంది. దీనికి సంబంధించిన 20 నెలల బకాయిలను 2028లో నాలుగు విడతల్లో చెల్లించనున్నారు. జనవరి, మార్చి, మే, జులై నెలల్లో బకాయిలు జమ చేయనున్నారు. 2024 జులై 1 నుంచి చెల్లించనున్న డీఏఅలాగే 2024 జులై 1 నుంచి 2.73 శాతం డీఏ చెల్లించనున్నారు. దీనికి సంబంధించిన 26 నెలల బకాయిలను 2027లో నాలుగు విడతల్లో అందించనున్నారు. ఏప్రిల్, జూన్, ఆగస్టు, అక్టోబరు నెలల్లో బకాయిలు చెల్లించనున్నారు. పింఛనుదారులకు కూడా ఇదే విధానంలో డీఏ బకాయిలు పింఛనుదారులకు కూడా ఇదే విధానంలో డీఏ బకాయిలను చెల్లించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ఉద్యోగులు, పింఛనుదారులకు సెప్టెంబరు జీతంతోనే పెరిగిన డీఏ ప్రయోజనం అందనుంది

## ఫోక్సో కేసులో నిందితుడికి 5 ఏళ్ల జైలు శిక్ష..రూ.6,000/-లు జరిమానా

-పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటన

-తీర్పు వెలువరించిన న్యాయమూర్తి కె. శైలజ

-మహిళలు, చిన్నారులపై వికృత చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

-బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



**బాపట్ల జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** మహిళలు, చిన్నారులపై వికృత చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బాపట్ల జిల్లా పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 సంవత్సరంలో 7 సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలికపై వికృత చేష్టలకు పాల్పడిన నిందితుడికి ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.6,000/- జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. కేసు

వివరాల్లోకి వెళితే పర్చూరు మండలము పోతుకట్ల గ్రామానికి చెందిన 7 సంవత్సరాల మైనర్ బాలిక 2023 సెప్టెంబర్ 26న మధ్యాహ్న సమయంలో తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లడంతో ఇంటి వద్ద ఒంటరిగా ఆడుకుంటుండగా, అదే గ్రామానికి చెందిన నాదండ్ల వెంకట స్వామి (56) పప్పులు, చాక్లెట్లు కొనిస్తానని మాయ మాటలు చెప్పి ఆమెపై వికృత చేష్టలకు పాల్పడ్డాడు. అనంతరం బాలిక తల్లిదండ్రులకు విషయం తెలుపగా వారు ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి పర్చూరు యస్.ఐ ఎన్.సి.ప్రసాద్ పలు సెక్షన్ల కింద క్రైమ్ నంబర్ 151/2023 గా పోక్సో కేసు నమోదు చేశారు.

వెంటనే పర్చూరు ఎస్.ఐ దర్యాప్తు ప్రారంభించి, మైనర్ బాలిక, ఫిర్యాదుదారు మరియు ఇతర సాక్షులను విచారించి వారి వాంగ్మూలాలు నమోదు చేశారు. నేరస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, నిందితుడిపై మోపబడిన అభియోగాన్ని తగిన సాక్ష్యాధారాలతో నిరూపించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. నేరస్థలం వద్ద సేకరించిన భౌతిక సాక్ష్యాలను నిపుణుల పరిశీలనకు పంపించారు. నిపుణుల నివేదికలను ఇతర సాక్ష్యాలతో కలిపి సంబంధిత కోర్టులో వి.రవి శంకర్ రెడ్డి గారు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. సదరు కేసు ఒంగోలు స్పెషల్ కోర్టు మరియు పోక్సో కోర్టులో విచారణకు రాగా, బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ స్వీయ పర్యవేక్షణలో పర్చూరు సిఐ బి.నాగ భూషణం, పర్చూరు ఎస్.ఐ పులి గోపి, కోర్టు కానిస్టేబుల్ ఎమ్.కిరణ్ కుమార్ సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి, సమయానికి కోర్టులో హాజరుపరిచారు. స్పెషల్ పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావు కోర్టులో వాదించి నిందితునిపై మోపబడిన నేరాన్ని తగిన సాక్ష్యాలతో నిరూపించారు. ఒంగోలు స్పెషల్ పోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ సాక్షులు తెలిపిన వాంగ్మూలాలు, దర్యాప్తు అధికారి సేకరించిన భౌతిక ఆధారాలను పరిగణలోకి తీసుకుని సెప్టెంబర్ నెల 11న శుక్రవారం నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.6,000/-లు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలికి రూ.10,000/- నగదును ఆర్థిక పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ బాలికలు, మహిళలపై జరిగిన నేరాలకు, ఇతర తీవ్రమైన నేరాలకు సంబందించిన కేసులను వేగంగా దర్యాప్తు నిర్వహించి నిర్ణీత గడువులోపు కోర్టుల్లో ఛార్జ్ షీట్ దాఖలు చేసి, విచారణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సాక్షులకు భయం లేకుండా సాక్ష్యం చెప్పేలా తర్ఫీదు ఇవ్వడం వల్లనే నిందితులకు శిక్షలు పడుతున్నాయని తెలిపారు. కేసు దర్యాప్తును వేగవంతంగా నిర్వహించి నిందితుడికి జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పీపి లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## 8వ జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో పాల్గొన్న బాపట్ల కలెక్టర్, జిల్లా ఎస్పీ



**బాపట్ల, జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 8వ జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సు రెండవ రోజు సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలోని పరిస్థితులు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పటిష్టమైన భద్రతా చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో 'శిరోరక్ష - ప్రాణరక్ష' కార్యక్రమం పోషిస్తున్న ముఖ్య భూమిక తదితర అంశాలను ప్రభుత్వానికి నివేదించారు.

ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.

## ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బస్ షెల్టర్ ప్రారంభం




వికారాబాద్ పట్టణంలోని 29వ వార్డు ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కొత్తగా నిర్మించిన బస్ షెల్టర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య శుక్రవారం ప్రారంభించారు. వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, ఇతర కౌన్సిలర్లతో కలిసి ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఎండ, వానల నుంచి ఉపశమనం కల్పించేందుకే ఈ బస్ షెల్టర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. పట్టణంలో ప్రజా సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యమిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, పురపాలక అధికారులు పాల్గొన్నారు

## టీటీడీ స్కూళ్లలో తన ఇద్దరు కుమారుల్ని చేర్పించిన.. ఐఏఎస్ అధికారి గోపీనాథ్

-స్ఫూర్తిదాయక నిర్ణయం తీసుకున్న టీటీడీ జేఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి ప్రభల గోపీనాథ్

-ప్రైవేట్ పాఠశాలల నుంచి తన ఇద్దరు కుమారులను మాన్పించిన వైనం

-తిరుపతి లోని టీటీడీ పాఠశాలల్లో 7వ, 4వ తరగతుల్లో చేర్పించిన జేఈవో

-ఉన్నతాధికారి నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు,

-ఆదర్శంగా నిలిచారంటూ అభినందనలు



**తిరుపతి,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఉన్నత హోదాలో ఉన్న అధికారులు తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదివించడం సాధారణంగా కనిపిస్తుంటుంది. కానీ, దీనికి భిన్నంగా టీటీడీ జేఈవో, ఐఏఎస్ అధికారి ప్రభల గోపీనాథ్ ఆదర్శనీయమైన నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న తన ఇద్దరు కుమారులను టీటీడీ ఆధ్వర్యంలోని పాఠశాలల్లో చేర్పించి అందరి దృష్టిని ఆకర్షించారు. వివరాల్లోకి వెళితే.. గ్రూప్-1 అధికారిగా సర్వీసులో చేరి ఐఏఎస్ హోదా పొందిన ప్రభల గోపీనాథ్, గత ఆగస్టు నెలలోనే టీటీడీ జేఈవో (వైద్యం, విద్య)గా బాధ్యతలు చేపట్టారు. తాజాగా ఆయన తన పెద్ద కుమారుడు ఆనంద్ మహిత్‌ను తిరుపతి లోని ఎస్‌జీఎస్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతిలో, చిన్న కుమారుడు నాగ అనీష్ అగస్త్యను ఎస్వీ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతిలో చేర్పించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై నమ్మకంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.

**జేఈవో గోపీనాథ్‌పై సర్వత్రా ప్రశంసలు**

అంతేకాకుండా గోపీనాథ్ సతీమణి ప్రతిరోజూ స్వయంగా పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లి, సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకువస్తున్నారు. ప్రభుత్వ, ట్రస్ట్ ఆధ్వర్యంలోని విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందనే బలమైన సందేశాన్ని తన చర్య ద్వారా చాటిచెప్పిన జేఈవో గోపీనాథ్‌పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన నిర్ణయం ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

●చెరువులు, బేబీ పాండ్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ





**మిడ్జిల్, సెప్టెంబర్ 11 జర్నలిస్ట్ డైరీ :** వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి.జానకి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని నిమజ్జనానికి అనువైన చెరువులు, కృత్రిమ బేబీ పాండ్లను వారు సంయుక్తంగా పరిశీలించారు. క్రిస్టియన్‌పల్లి సమీపంలోని బేబీ పాండ్‌తో పాటు పాలకొండ, శ్రీనివాస్ కాలనీ, అప్పన్నపల్లి, చిన్నదర్పల్లి చెరువులను పరిశీలించారు. అప్పన్నపల్లి చెరువు వద్ద రెండు పెద్ద బేబీ పాండ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన కేంద్రాల వద్ద బారికేడ్లు, విద్యుత్ దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలు నిర్దేశిత నిమజ్జన కేంద్రాలను మాత్రమే వినియోగించేలా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. మహబూబ్‌నగర్ నుంచి వచ్చే పెద్ద విగ్రహాల నిమజ్జనానికి బీచుపల్లి వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని గద్వాల జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మల్లాపూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం

**గర్భకోశ వ్యాధుల నివారణపై పాడి రైతులకు అవగాహన**



**మిడ్జిల్, సెప్టెంబర్ 11 జర్నలిస్ట్ డైరీ :** మిడ్జిల్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పశువైద్య-పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భకోశ వ్యాధుల నివారణపై పాడి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు 46 పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. 12 దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ అనుప శివరాజ్ మాట్లాడుతూ ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయంతో పాటు పాడి సంపదను పెంపొందించుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. పశు పోషణ, సెక్స్ సార్టెడ్ సీమెన్ ద్వారా ఆడ దూడల ఉత్పత్తి, రాయితీపై గడ్డి విత్తనాల పంపిణీ, పశువులకు సకాలంలో టీకాలు, వైద్య సేవలపై రైతులకు వివరించారు. పశువులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు శాఖ తరఫున చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, డాక్టర్ ఆషారాణి, విజయ డైరీ ప్రెసిడెంట్, ఉపసర్పంచ్ అంజిరెడ్డి, గ్రామ పెద్దలు బంగారు, సుధాకర్ రెడ్డి, జంగారెడ్డి, సైదులు, జేవీఓ సత్యం, వీఎల్‌ఓ దామోదర్, ఓఎస్ సత్యం, గోపాలమిత్రులు నర్సింహులు, మల్లేష్, రామకృష్ణతో పాటు పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్**




**మిడ్జిల్, సెప్టెంబర్ 11, జర్నలిస్ట్ డైరీ :** వినాయక చవితి సందర్భంగా జిల్లాలో గణపతి మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ తెలిపారు. మండపం ఏర్పాటు ప్రదేశం, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం, వాహనం వివరాలతో పాటు కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలను పోలీస్ శాఖ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ తీగలు, ట్రాఫిక్, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని, మండపాల వద్ద విద్యుత్, అగ్నిప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం అందించాలని తెలిపారు.

## సంక్షేమం కోసం కుటుంబాలు విడిపోవద్దు...

# ఫ్యామిలీ యూనిట్‌కే ప్రాధాన్యం

**-సీఎం చంద్రబాబు**

**-కొత్త పెన్షన్ల జారీకి ముందే కుటుంబాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచన**

**-యానాటి కొండ సామాజిక వర్గానికి ఎస్టీలకు కల్పించే ప్రయోజనాలు వర్తింపు**

**-అసంపూర్తిగా ఉన్న కాపు కార్పొరేషన్ భవనాలను పూర్తి చేయాలని ఆదేశం**

**-సంక్షేమం నుంచి కుటుంబ సాధికారత దిశగా పాలన సాగాలని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి**



**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** సంక్షేమ పథకాల ప్రయోజనాల కోసం కుటుంబాలు చిన్న చిన్న యూనిట్లుగా విడిపోవడాన్ని నిరుత్సాహపరచాలని, భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలన్నింటినీ 'ఫ్యామిలీ యూనిట్' ప్రాతిపదికనే అమలు చేయాలని సీఎం చంద్రబాబు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పెద్ద కుటుంబానికి ప్రాధాన్యం ఇస్తూ, ఆ కుటుంబానికి ఎక్కువ ప్రయోజనాలు అందించడమే కూటమి ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు. నేడు అమరావతిలో జరిగిన 8వ కలెక్టర్ల సమావేశంలో రెండో రోజున, సూపర్-6 పథకాల అమలుపై ఆయన సమీక్ష నిర్వహించి, పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబాల మ్యాపింగ్ పూర్తి చేయాలన్న సిఎం**

కొత్తగా పెన్షన్లు మంజూరు చేసే ప్రక్రియకు ముందే రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సీఎం సూచించారు. అయితే, ప్రస్తుతం ఉన్న లబ్ధిదారులను యథాతథంగా కొనసాగించాలని స్పష్టత ఇచ్చారు. రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం కుటుంబాలు విడిపోవడం సమాజానికి మంచిది కాదని, పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండాలని అన్నారు. దీనికి అనుగుణంగానే అధికారులు కార్యాచరణ రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కుటుంబంలో ఎంత మంది సభ్యులుంటే అంతమందికీ తలసరి ఐదు కిలోల చొప్పున రేషన్ బియ్యం అందించేలా చూడాలని చెప్పారు.

**ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యం**

రాష్ట్రంలో ఇప్పటివరకు సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేయగా, అందులో రూ.75 వేల కోట్లు కేవలం పెన్షన్లకే కేటాయించినట్లు చంద్రబాబు తెలిపారు. ఆర్థిక అసమానతలను తగ్గించి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇకపై కేవలం సంక్షేమంతో ఆగిపోకుండా, కుటుంబాలను సాధికారత వైపు నడిపించే 'వెల్ఫేర్ టు ఎంపవరింగ్ ఫ్యామిలీస్' విధానంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సెర్ప్, మెప్మా ద్వారా 'వన్ ఫ్యామిలీ.. వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేసి, ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించారు.

**యానాటి కొండ వర్గానికి ఎస్టీ ప్రయోజనాలు**

ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం జిల్లాలోని యానాటి కొండ సామాజిక వర్గాన్ని ఎస్టీల్లో చేర్చాలనే దీర్ఘకాల డిమాండ్‌ను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, ఒక సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చే అధికారం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని, అయితే ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు వారికి అండగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. బుడగజంగాల తరహాలోనే, యానాటి కొండ సామాజిక వర్గానికి కూడా ఎస్టీలకు వర్తించే అన్ని సంక్షేమ ప్రయోజనాలను అందించాలని తక్షణమే ఆదేశాలు జారీ చేశారు.

**కాపు కార్పొరేషన్ భవనాలను వెంటనే పూర్తి చేయాలి**

అదేవిధంగా రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న కాపు కార్పొరేషన్ భవనాలను వెంటనే పూర్తి చేయాలని, వక్ఫ్ ఆస్తుల ద్వారా ఆదాయం పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యం

**టాస్క్ సిఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి**






**ఆమనగల్లు, సెప్టెంబర్11 జర్నలిస్ట్ డైరీ :** ఐదు మండలాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను పూర్తిచేసుకుని శుక్రవారం కడ్తాల్ లో ఆరవ మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కడ్తాల్ పట్టణంలోని ఎంబీఏ గార్డెన్ లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. శంకర నేత్రాలయ, చెన్నై కు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులచే నిర్వహిస్తున్న ఈ శిబిరానికి కడ్తాల్ మండలం తో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వైద్య నిపుణులు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు, శస్త్ర చికిత్సలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల్లో కంటి సమస్యలు ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలామంది సరైన సమయంలో వైద్యం చేయించుకోలేకపోతున్నారని, అలాంటి పరిస్థితుల్లో కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచిత శాస్త్ర చికిత్సలు, కంటి అద్దాలు అందిస్తూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమం ఎంతో అభినందనీయం అని పేర్కొన్నారు. ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వరుసగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా నిలవడం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవ దృక్పథానికి నిదర్శనమని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అందుకే ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లే విధంగా సుంకిరెడ్డి చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు ఖరీదైన కంటి వైద్యం ఉచితంగా అందుబాటులో ఉండాలన్నది ఈ సేవా కార్యక్రమం వెనుక ప్రధాన ఉద్దేశం అని, ముఖ్యంగా పేద కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి సమస్యలకు సరైన సమయంలో వైద్యం అందకపోవడం బాధాకరమన్నారు. అందుకే కంటి పరీక్షల నుంచి అవసరమైన శస్త్ర చికిత్సలు, కంటి అద్దాల పంపిణీ వరకు వీలైనంత ఎక్కువ మందికి ఉచితంగా వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని సుంకిరెడ్డి అన్నారు. వెల్దండ నుంచి ప్రారంభమైన ఈ కంటి వైద్య శిబిరాల సేవ ప్రయాణం ఆమనగల్, కల్వకుర్తి , మాడుగుల, తలకొండపల్లి, మండలాల్లో విజయవంతంగా పూర్తిచేసుకుని ఇప్పుడు కడ్తాల్లో చేరిందని అన్నారు. కడ్తాల్లో సెప్టెంబర్ 11 నుండి 16 వరకు ఉచిత కంటి పరీక్షలు, సెప్టెంబర్ 15 నుండి 19 వరకు అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ అసిఫ్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి, మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు తేజు రామ్, బిఖ్య నాయక్, చిట్టి రమేష్, గోపి నాయక్, రమేష్, సీనియర్ నాయకులు చందోజి, అప్పం శ్రీనివాసులు, కంబల్ల పరమేష్,వెంకటేష్, ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు నేత్రాలయ వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది ,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంచన్‌పల్లిలో

# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

**100 మందికి వైద్య పరీక్షలు.. 25 మంది నుంచి క్షయ నిర్ధారణకు నమూనాల సేకరణ**



**మిడ్జిల్, సెప్టెంబర్ 11 జర్నలిస్ట్ డైరీ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మీర్జా ఆదేశాల మేరకు మిడ్జిల్ మండలంలోని కంచన్‌పల్లి గ్రామంలో శుక్రవారం ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం, దగ్గు, జలుబు, కాళ్లు --ఒళ్లు నొప్పులు తదితర సమస్యలతో వచ్చిన సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో క్షయ వ్యాధి అనుమానితులు 25 మందిని గుర్తించి కఫం నమూనాలు సేకరించారు. పరీక్షల్లో క్షయ నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందించడంతో పాటు పౌష్టికాహారం కోసం నెలకు రూ.500 చొప్పున ఆరు నెలల పాటు ఆర్థిక సహాయం అందుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యుడు డాక్టర్ శశాంక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయుబ్ ఖాన్, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, సంపత్‌కుమార్, ఏఎన్ఎం పారిజాత, ఆశా కార్యకర్తలు జుబేదా, శోభ, శిరీష, బాలమణి, లక్ష్మి, లక్ష్మమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

## బిజినెస్

# భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

**రూ.2,620 వరకు పతనమైన పసిడి**

**కిలో వెండిపై రూ.10 వేల తగ్గుదల**

**హైదరాబాద్, సెప్టెంబరు 11:**
బంగారం, వెండి ధరలు శుక్రవారం భారీగా తగ్గి కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో పాటు బులియన్ మార్కెట్‌లో నమోదైన మార్పుల కారణంగా పసిడి, వెండి ధరల్లో గణనీయమైన తగ్గుదల కనిపించింది. బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,400 తగ్గి రూ.1,40,150కు చేరుకుంది. అలాగే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,620 తగ్గి రూ.1,52,890 వద్ద కొనసాగుతోంది. ఇటీవల వరుసగా పెరిగిన బంగారం ధరలు ఒక్కసారిగా తగ్గడంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. మరోవైపు వెండి ధర కూడా భారీగా క్షీణించింది. కిలో వెండిపై ఏకంగా రూ.10,000 తగ్గడంతో




ధర రూ.2,45,000కు చేరింది. పండుగల సీజన్‌కు ముందు బంగారం, వెండి ధరల్లో ఈ స్థాయిలో తగ్గుదల రావడం వినియోగదారులకు కొంత ఉపశమనం కలిగించే అంశంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే ధరలు అమల్లో ఉండనున్నాయి. రానున్న రోజుల్లో అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు, డాలర్ మారకపు విలువ, బులియన్ మార్కెట్ ధోరణులను బట్టి ధరల్లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# యూపీఐ చెల్లింపుల్లో కొత్త ‘ట్యాప్ అండ్ పే’ విధానం

**క్యూఆర్ కోడ్ స్కాన్ అవసరం లేకుండానే చెల్లింపులు**

**ఎన్ఎఫ్‌సీ టెక్నాలజీతో మరింత వేగవంతమైన లావాదేవీలు**




న్యూఢిల్లీ,
: దేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో యూపీఐ లావాదేవీల విధానంలో మరో కీలక మార్పు రానుంది. ప్రస్తుతం విస్తృతంగా ఉపయోగిస్తున్న క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానానికి బదులుగా ‘ట్యాప్ అండ్ పే’ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం దేశంలో ప్రతి నెలా 20 బిలియన్లకు పైగా యూపీఐ లావాదేవీలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో చెల్లింపులను మరింత సులభతరం చేయడానికి ఎన్ఎఫ్‌సీ టెక్నాలజీ ఆధారంగా పనిచేసే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే దుకాణాలు, షాపింగ్ మాల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ బండ్లు వంటి చోట్ల క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సిన అవసరం ఉండదు. వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌ను లేదా ఎన్ఎఫ్‌సీ సపోర్ట్ ఉన్న పరికరాన్ని చెల్లింపు యంత్రానికి దగ్గరగా ట్యాప్ చేస్తే చెల్లింపు పూర్తవుతుంది. ప్రస్తుతం కొన్ని బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు ఈ సాంకేతికతపై ప్రయోగాలు నిర్వహిస్తున్నాయి. రాబోయే రెండు నుంచి మూడు సంవత్సరాల్లో ఈ విధానం దేశవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో యూపీఐ చెల్లింపులు మరింత వేగవంతంగా, సురక్షితంగా మారడంతో పాటు డిజిటల్ లావాదేవీలకు కొత్త ఊపు లభించే అవకాశం ఉంది.

# అక్టోబర్ 9 నుంచి ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్?

**-సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం**

**-బ్యాంక్ కార్డులపై 10 శాతం వరకు తగ్గింపు అవకాశం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:**
ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ నిర్వహించే ‘బిగ్ బిలియన్ డేస్’ సేల్ కోసం వినియోగదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది సేల్ అక్టోబర్ 9 నుంచి ప్రారంభం కావచ్చంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఫ్లిప్‌కార్ట్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రచారంలో ఉన్న వివరాల ప్రకారం యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులతో కొనుగోళ్లు చేసే వినియోగదారులకు 10 శాతం వరకు తక్షణ తగ్గింపు లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తులపై భారీ డిస్కౌంట్లు అందించే అవకాశం ఉందని వినియోగదారులు అంచనా




వేస్తున్నారు. ప్రతి ఏడాది పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఫ్లిప్‌కార్ట్ ‘బిగ్ బిలియన్ డేస్’ సేల్‌ను నిర్వహిస్తుంటుంది. ఈ సేల్ సందర్భంగా లక్షలాది ఉత్పత్తులపై ప్రత్యేక ఆఫర్లు, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. మరోవైపు ఫ్లిప్‌కార్ట్‌కు పోటీగా అమెజాన్ కూడా అక్టోబర్‌లో ప్రత్యేక సేల్ నిర్వహించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే రెండు సంస్థలు అధికారికంగా తేదీలను ప్రకటించిన తర్వాతే సేల్‌కు సంబంధించిన పూర్తి వివరాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# చరిత్ర సృష్టించిన లేడీ సెహ్వాగ్..!

**చరిత్ర సృష్టించిన షఫాలీ వర్మ**

**ఆసియాకప్ సెమీస్‌లో హాఫ్ సెంచరీ**

**స్మృతి మంధాన రికార్డు బద్దలు**

ఉమెన్స్ ఆసియా కప్ 2026 సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై భారత్ ఘనవిజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం దుబాయ్ వేదికగా జరిగిన ఈ మ్యాచులో టీమిండియా ఓపెనింగ్ బ్యాటర్ షఫాలీ వర్మ .. విధ్వంసకర ఇన్నింగ్స్‌తో అలరించింది. దీంతో మహిళల ఆసియాకప్ 2026లో ఫైనల్ బెర్తు సాధించిన తొలి జట్టుగా భారత్ నిలిచింది. ఈ మ్యాచులో షఫాలీ.. 40 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 64 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకుంది. అంతేకాకుండా పలు రికార్డులను ఆమె బద్దలు కొట్టింది. 2026 క్యాలెండర్ ఇయర్‌లో అంతర్జాతీయ మహిళల టీ20లలో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా స్మృతి మంధానను దాటి షఫాలీ నంబర్ 1 స్థానానికి చేరుకుంది. స్మృతి మంధాన 18 ఇన్నింగ్స్‌ల్లో 590 పరుగులతో అగ్రస్థానంలో ఉండేది. కానీ షఫాలీ వర్మ 20 ఇన్నింగ్స్‌లలో 151.67 సంచలన స్ట్రైక్ రేట్‌తో



మొత్తం 593 పరుగులతో స్మృతిని అధిగమించింది. ఈ జాబితాలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (465 పరుగులు) మూడో స్థానంలో ఉండగా, జెమిమా రోడ్రిగ్స్ (345), రిచా ఘోష్ (231) తదుపరి స్థానాల్లో ఉన్నారు. ఇక మ్యాచ్ ముగిసిన అనంతరం షఫాలీ వర్మ దుబాయ్‌లోని తీవ్రమైన వాతావరణంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. “గ్రౌండ్‌లో హ్యుమిడిటీ (ఉక్కపోత) విపరీతంగా ఉంది. మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కొన్ని క్షణాల్లో నాకు అసలు ఊపిరి కూడా ఆడలేదు. ఒకేసారి ఎక్కువగా శ్వాస తీసుకుంటూ ఇన్నింగ్స్ నిర్మించేందుకు ప్రయత్నించా. తొలి 6 ఓవర్లలో పరుగులు చేయడం సులభం కాబట్టి పవర్ ప్లేలో ఫోర్లు, సిక్సర్లు బాది భారీ స్కోరు సాధించడమే నా బాధ్యత అని భావించి ఆడాను” అని షఫాలీ తెలిపింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. 6 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. అనంతరం బంగ్లాదేశ్ 20 ఓవర్లలో కేవలం 7 వికెట్ల నష్టానికి 109 పరుగులు మాత్రమే చేసి, 40 రన్స్ తేడాతో ఓడిపోయింది. నేడు శ్రీలంక, పాకిస్తాన్ జట్ల మధ్య రెండో సెమీస్ జరగనుంది. ఇందులో గెలిచిన జట్టుతో భారత్.. సెప్టెంబర్ 13న ఫైనల్‌లో తలపడనుంది.

# షేర్లపై ధోనీకి ఆసక్తి లేదు.. వాటా అంశంపై అతడు మాతో మాట్లాడలె..!

భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్ భవితవ్యంపై అనిశ్చితి కొనసాగుతుండగా.. తదుపరి చెన్నై సూపర్ కింగ్స్ కోచ్ అతడేనా? అనే ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. ఈ ఉత్కంఠ కొనసాగుతుండగానే ధోనీ ఫ్రాంచైజీలో వాటా కొన్నాడనే వార్తలు ఇటీవల వైరలయ్యాయి. దాంతో ఈ విషయంపై ఫ్రాంచైజీ స్పందించింది. అసలు ధోనీకి తమను ఈ విషయం అడగలేదని, అతడికి ఆసక్తి కూడా లేదని వెల్లడించింది సీఎస్కే. అయితే.. మహీ భాయ్ మాత్రం వాటా కొనాలని భావించినట్టు కొన్ని కథనాలు చెబుతున్నాయి. ఐపీఎల్‌లోనూ సారథిగా చెరగని ముద్ర వేసిన మహేంద్ర సింగ్ ధోనీ సీఎస్కేలో వాటా కొన్నాడనే వార్తలు చర్చనీయాంశంగా మారాయి. ఆరంభ సీజన్ నుంచి చెన్నై జట్టుకు కొండంత ఆస్తిలా మారిన ధోనీకి ఫ్రాంచైజీలో వాటా ఉందని కథనాలు రాగా యాజమాన్యం మాత్రం అదేం లేదంటోంది. ఫ్రాంచైజీలో వాటా కావాలని ధోనీ ఎప్పుడూ అడగలేదు. ఈ విషయాన్ని మేము చర్చించలేదు. వాటా అంశంపై యజమాని ఎన్ శ్రీనివాసన్‌తో ధోనీ మాట్లాడినట్టు కూడా మాకు తెలియదు అని సీఎస్కే




అధికారి ఒకరు మీడియాతో అన్నారు. కానీ, ఆయన చెబుతున్నది అవాస్తమని, సీఎస్కే షేర్లు ధోనీ కొన్నాడని కొన్ని కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రైవేట్‌గా కొన్నాడా..?
చెన్నై సూపర్ కింగ్స్ షేర్లను అమ్మకానికి పెట్టినప్పుడు ధోనీ కొన్నాడట. అయితే.. బహిరంగ మార్కెట్లో మాత్రం ఫ్రాంచైజీ తమ షేర్లను విక్రయించలేదు. మరి.. అలాంటప్పుడు తాలా ఎలా కొన్ని షేర్లను కొన్నాడు? అనే సందేహం వస్తుంది అందరికి. మార్కెట్ జాబితాలో సీఎస్కే కంపెనీ రిజిష్టర్ కానందున.. ప్రైవేట్‌గా ధోనీ వీటిని కొన్నట్టు సమాచారం.
క్రిక్‌బజ్ కథనం ప్రకారం ఈ మాజీ కెప్టెన్ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నాయి. వాటాదారుల పరంగా చూస్తే ధోనీ వద్ద ఉన్నవి చాలా తక్కువ. ప్రస్తుతం సీఎస్కే షేర్ల విలువ.. రూ.37.94 కోట్లు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ధోనీ ఈ నెలాఖరున స్వదేశం రానున్నాడు. అనంతరం చెన్నై తదుపరి కోచ్‌ను ఖరారు చేయడంలో ఫ్రాంచైజీతో చర్చించనున్నాడు మహీ భాయ్.

## స్పోర్ట్స్

# యూఎస్ ఓపెన్ మహిళల ఫైనల్లో రిబకినా-సబలెంకా పోరు

**టైటిల్ కోసం టాప్-2 ఆటగాళ్ల మధ్య హోరాహోరీ**

**హ్యాట్రిక్‌పై సబలెంకా గురి.. నంబర్‌వన్ ర్యాంక్‌పై రిబకినా కన్ను**



**న్యూయార్క్**
యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ టాప్-2 ఆటగాళ్లు అరినా సబలెంకా, ఎలినా రిబకినా తలపడనున్నారు. సెమీఫైనల్స్‌లో ప్రత్యర్థులపై అద్భుత విజయాలు నమోదు చేసిన ఇద్దరూ తుది పోరుకు అర్హత సాధించారు. దీంతో శనివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌పై టెన్నిస్ అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. కజకిస్థాన్‌కు చెందిన రెండో సీడ్ ఎలినా రిబకినా సెమీస్‌లో అమెరికా స్టార్ కోకో గాఫ్‌ను 3-6, 6-4, 6-4తో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. తొలి సెట్ కోల్పోయినప్పటికీ ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుని వరుసగా రెండు సెట్లు గెలిచి విజయాన్ని సొంతం చేసుకుంది. మరోవైపు ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్ అరినా సబలెంకా సెమీస్‌లో అమెరికన్ ప్లేయర్ జెస్సికా పెగులాపై 7-5, 6-2తో విజయం సాధించింది. ప్రస్తుతం 99 వారాలుగా ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌లో కొనసాగుతున్న సబలెంకా వరుసగా మూడోసారి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. అయితే రిబకినాకు ఈ ఫైనల్ మరింత కీలకంగా మారింది. ప్రస్తుతం ప్రపంచ రెండో ర్యాంక్‌లో ఉన్న ఆమె టైటిల్ గెలిస్తే నంబర్‌వన్ స్థానాన్ని సవాల్ చేసే అవకాశం ఉంటుంది. ఇద్దరు టాప్ సీడ్లు ఫైనల్లో తలపడుతుండటంతో ఉత్కంఠభరిత పోరు ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్-2 సీడ్లు తలపడటం 2013 తర్వాత ఇదే తొలిసారి. 2013లో సెరీనా విలియమ్స్, విక్టోరియా అజరెంకా ఫైనల్లో పోటీపడ్డారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత మళ్లీ అదే తరహా పోరు జరగనుండటంతో ఈ ఫైనల్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# సంయుక్త మీనన్ బర్త్ డే టీజర్ విడుదల..

## - వీరనారి అవతారం లుక్‌కు ఫిదా అవుతున్న ఫ్యాన్స్!



నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం 'స్వయంభు' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో సంయుక్త, నభా నటేశ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం దాదాపు రెండేళ్లుగా షూటింగ్ జరుపుకుని ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేసుకుంది. ఈ రోజు సంయుక్త మీనన్ బర్త్ డే సందర్భంగా 40 సెకన్ల టీజర్ విడుదల చేశారు. ఇందులో వీరనారి పాత్రలో సంయుక్త కనిపించిన తీరు, కత్తి యుద్ధాలు చేసిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.ఇప్పటివరకు గ్లామర్, ఎమోషనల్ పాత్రల్లో కనిపించిన సంయుక్త.. 'స్వయంభు'లో మాత్రం పూర్తి భిన్నమైన అవతారంలో కనిపించబోతున్నట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. 'స్వయంభు' కథ చారిత్రక నేపథ్యంలో సాగనున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతోంది. రాజ్యాలు, అంతర్యుద్ధాలు, ప్రజలను కాపాడేందుకు జరిగే పోరాటాలు, వీరత్వంతో కూడిన సన్నివేశాలతో సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో సంయుక్త పోషిస్తున్న పాత్రకు కూడా కథలో కీలకం కానుంది. చేతిలో కత్తి పట్టుకుని యుద్ధరంగంలో పోరాడుతున్న ఆమె సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీరనారి గెటప్‌లో సంయుక్త లుక్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. మరో హీరోయిన్ నభా నటేశ్ కూడా ఈ సినిమాలో యువరాణి పాత్రలో కనిపించనుంది. ఆ మధ్య విడుదలైన టీజర్‌లో ఆమె లుక్ కూడా రాజసం ఉట్టిపడేలా ఉంది. చారిత్రక నేపథ్యానికి తగ్గట్టుగా రూపొందించిన సెట్స్, వస్త్రధారణ, పాత్రల లుక్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నిఖిల్ కూడా తన కెరీర్‌లో ఇంతకు ముందు చేయని తరహా పాత్రలో కనిపించనున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు భావోద్వేగాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఉన్నట్లు కనిపిస్తోంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర ఎలా ఉండబోతుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. చారిత్రక నేపథ్యానికి భారీ యాక్షన్, విజువల్స్, డ్రామాను జోడించి సినిమాను రూపొందించినట్లు కనిపిస్తోంది.



ట్రెడిషనల్ లుక్‌లో అదరగొట్టిన 'బేబి' బ్యూటీ వైష్ణవి చైతన్య..!

# ప్రభాస్ 'ఫౌజీ' వాయిదా?

## 'స్పిరిట్' విడుదలపై పడనున్న ప్రభావం!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న సినిమాల విడుదల తేదీలకు సంబంధించి సోషల్ మీడియాలో తాజాగా రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ' సినిమాను తొలుత డిసెంబర్ 3, 2026న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. అయితే షూటింగ్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యం కారణంగా ఈ చిత్రాన్ని 2027 మార్చికి వాయిదా వేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.అయితే ఒకవేళ 'ఫౌజీ' విడుదల తేదీ మార్చికి మారితే, అది ప్రభాస్ ఇతర సినిమాల షెడ్యూల్‌పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటించనున్న భారీ బడ్జెట్ సినిమా 'స్పిరిట్'ను మార్చి 5, 2027న విడుదల చేసేలా ఇదివరకే షెడ్యూల్ ప్రకటించారు. 'ఫౌజీ' డేట్ మారుతుందనే ప్రచారం నేపథ్యంలో 'స్పిరిట్' విడుదల కూడా వాయిదా పడుతుందనే టాక్ వినిపిస్తోంది. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక స్పష్టత లేదు. నిర్మాణ సంస్థల నుంచి తుది నిర్ణయం వెలువడితేనే ఈ డేట్లపై పూర్తి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.




# అలా కనిపించడమే నా లక్ష్యం

కేవలం అందంతో మాత్రమే కాకుండా నటనతో ప్రేక్షకుల మనసుల్ని గెలవాలన్నదే తన లక్ష్యం అంటున్నది కన్నడభామ ఆషికా రంగనాథ్. ఈ గురువారం 'సర్దార్ 2' సినిమా ద్వారా పాన్ ఇండియా ప్రేక్షకులను పలకరించింది ఈ అందాలభామ. పాత్రల ఎంపిక గురించి ఆషికా మాట్లాడుతూ 'సినీరంగంలోకి ప్రవేశించిన రెండుమూడేళ్లకే తెలుగులో అవకాశాలు వచ్చాయిఆ టైమ్‌లో ఎలాంటి పాత్రలను ఎంచుకోవాలో కూడా నాకు తెలియదు. వచ్చిన ప్రతి సినిమాకూ ఓకే చెప్పాను. ఇప్పుడు నాలో పరిపక్వత వచ్చింది. స్టార్ హీరోల పక్కన మెరవడం కంటే, ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో నటించడానికే ఆసక్తిగా ఉన్నా. కథ విన్నప్పుడు అందులో నా పాత్ర, ప్రేక్షకులపై దాని ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సినిమాలకు ఓకే చెబుతున్నాను. నటించిన ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపించడమే నా లక్ష్యం' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్.


# త్రివిక్రమ్ క్రేజీ ప్లాన్..

## తెలుగులోకి 'హనుమాన్ అంశ్'!




ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా తెరకెక్కిన సంచలన చిత్రం 'హనుమాన్ అంశ్' బాలీవుడ్‌లో కలెక్షన్లతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. అయితే ఇంతటి ఘనవిజయం సాధించిన సినిమా తెలుగులోకి రాబోతున్నట్లు తెలుస్తుంది. హిందీ బెల్ట్‌లో ఘన విజయం సాధించి ప్రేక్షకాదరణ పొందిన ఈ చిత్రాన్ని, టాలీవుడ్ ప్రముఖ అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెలుగులో విడుదల చేసే బాధ్యతలను తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని చిత్ర నిర్మాత నమ్రతా సింగ్ స్వయంగా వెల్లడించారు. భక్తి, దైవిక అంశాలతో రూపొందిన ఈ బయోపిక్ డ్రామాను తెలుగులోనూ అదే స్థాయిలో విజయవంతం చేసేందుకు త్రివిక్రమ్ చొరవ తీసుకోవడం విశేషం. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ భక్తి చిత్రాలను విశేషంగా ఆదరిస్తుంటారు కాబట్టి, 'హనుమాన్ అంశ్' తెలుగు వెర్షన్‌పై అటు ఆధ్యాత్మిక వర్గాల్లో, ఇటు సినీ పరిశ్రమలో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక విడుదల తేదీ వెలువడనుంది.

# డిసెంబర్‌లో వస్తున్న వృషకర్మ



నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకుడు. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మాతలు. మైథాలజీ, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలబోతగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో నాగచైతన్య ట్రెజర్ హంటర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన మేకోవర్ సరికొత్తగా ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉందని, అత్యుత్తమ ప్రమాణాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, దర్శకత్వం: కార్తీక్ దండు.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465